క్లుప్తంగా

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పెబ్బేరు రూరల్: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచరు మంజులారాణి అన్నారు. గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

గౌడ్‌లు తరలిరావాలి



పెబ్బేరు రూరల్: మండలంలోని అయ్యావారిపల్లి, తిప్పాయిపల్లి, గుమ్మడం, రంగాపురం గ్రామాల్లో మండల గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం గౌడ్‌లు సమావేశం నిర్వహించారు. నవంబర్ 5న వనపర్తిలో జరిగే గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రామన్‌గౌడ్, శివశంకర్‌గౌడ్, బస్వరాజుగౌడ్, వెంకటయ్యగౌడ్, జనార్దన్‌గౌడ్, యాదగిరిగౌడ్, గోపాల్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి



కొత్తకోట రూరల్: తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకద్ర నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా మండలంలోని రామనంతాపూర్‌కు చెందిన టీజీ మహేష్ ముదిరాజ్‌ను నియమించి, నియామక పత్రాన్ని గురువారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి వైస్ చైర్మన్ బండప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, జగన్‌ముదిరాజ్ అందజేశారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మహేష్‌ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలోని ముదిరాజ్‌ల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఎస్ జాగృతి జిల్లా యువజన విభాగం కన్వీనర్ దాసరి విజయ్, బొక్క శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కోడేరు: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మల్లేష్‌కు సంబంధించిన గేదె ఓ వ్యవసాయ పొలంలో మేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ దాదాపు రూ.60వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

ఎన్నికల పరిశీలకుడికి ఘన స్వాగతం



కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిల గ్రామానికి వచ్చిన జిల్లా ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ బేరా రమ్ చౌదరి గురువారం మండల కేంద్రానికి చేరుకున్నారు. దీంతో తహసీల్దార్ శ్రీకాంత్, అచ్చంపేట డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఖర్చులను అబ్జర్వర్ పరిశీలిస్తారన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు సోమశిలలోని టూరిజం అతిథిగృహంలో ఉంటారన్నారు. రోజువారీగా అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం తొలగించాలని కలెక్టర్‌కు వినతి

చిన్నచింతకుంట: మండలంలోని ఊకచెట్టువాగుపై నిర్మించిన చెక్‌డ్యాం తొలగించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కుర్వరమేష్ గురువారం కురుమూర్తి స్వామి ఆలయం వద్దకు వచ్చిన కలెక్టర్ రవినాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ చెక్‌డ్యాంతో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఎండుతున్న పంటలు



చిన్నమారూర్ శివారులో ఎండిపోతున్న వరి పంటను మేపుతున్న రైతులు

- సాగునీరు అందక ఇబ్బందులు
- చివరి ఆయకట్టు రైతుల అరిగోస
- అధికారులు, పాలకుల నిర్లక్ష్యమే కారణం

చిన్నంబావి: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో సాగునీరు లేక ఎండిపోవడంతో రైతుల శోకంలో మునిగిపోతున్నారు. కృష్ణానదిని, వానలను నమ్ముకొని మొక్కజొన్న, మినుము పంటలను సాగు చేస్తున్న రైతులకు కష్టాలు తప్పడం లేదు. కృష్ణానదిలో నీళ్లు ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న చిన్నమారు లిఫ్టు పని చేయకపోవడంతో పంటలకు సాగునీరు అందక రైతుల కష్టాలు రెట్టింపయ్యాయి. జూరాల ప్రాజెక్టు చివరి అయకట్టు ప్రాంతం కావడంతో కాల్వల ద్వారా వచ్చే సాగునీరు అందడం లేదు. దీంతో ఏమి చేయాలో తెలియక రైతులు పంటలను పశువులు, గొర్రెలకు మేతకు ఉపయోగిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పులే మిగిలేలా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.



పెద్దమారూర్ శివారులో మొక్కజొన్న పంట

మండలంలో ఇలా..

జూరాల ప్రాజెక్టు చివరి ఆయకట్టు కింద 25వేల ఎకరాల్లో పంట సాగు ఉంది. దీనికి తోడు చిన్నమారు, చెల్లపాడు లిఫ్టుల కింద మరో 10వేల ఎకరాల్లో మొదటి పంటగా వరి, మొక్కజొన్న, మినుముల పంటలను సాగు చేశారు. ప్రతి ఏడాది రెండు పంటలకు సాగు నీరు అందేది. కానీ ఈ ఏడాది ఒక్క పంటకు కూడా సాగునీరు రాకపోకడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దీనికి తోడు వర్షాలు సైతం ముఖం చాటేయడంతో రైతు కష్టాలు అంతకంతకు పెరిగాయి. కనీసం చిన్నమారు లిఫ్టు అయినా మరమ్మతులు పూర్తయింటే పెద్దమారు, కొప్పునూరు, చిన్నమారు, వెల్టూరు గ్రామాల్లోని దాదాపుగా 10వేల ఎకరాలకు సాగు నీరు అందేది. కానీ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో దానిని పట్టించుకోకపోవడంతో చేతికొచ్చిన పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్క పంటకైనా నీరివ్వండి

ప్రతి ఏడాది పుష్కలంగా రెండు పంటలు సాగు చేసుకునే వాళ్లం. కానీ ఈ ఏడాది ఒక్క పంట కూడా వచ్చేలా లేదు. వానలు లేక కాల్వల వెంబడి నీరు రాక చేతికొచ్చిన పంటలు ఎండుతుంటే తమ బతుకులు సాగేదట్ల. ఇది ఇలాగే కొనసాగితే రైతులు బతకడం కష్టం.

– బిచ్చన్న, రైతు

పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం

పాలకుల నిర్లక్ష్యం కారణంగా పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలే శరణ్యం అనిపిస్తుంది. చిన్నమారు లిఫ్టు మరమ్మతు చేసి సాగునీరు అందించి ఉంటే పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చేది కాదు. ఆరేళ్లుగా మరమ్మతుకు నిధులు వచ్చినా.. నేటికీ పనులు కాలేందటే అధికారులు, పాలకుల నిర్లక్ష్యం ఎలా ఉందో అర్థం అవుతుంది.

– గోవిందు యాదవ్, చిన్నంబావి

ముస్లిం రిజర్వేషన్లను గాలికొదిలారు



కొత్తకోటలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

కొత్తకోట: రాష్ట్రంలోని ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి సీఎం కేసీఆర్ మోసం చేశారని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సలీంఖాన్, ముజీబ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఇస్లామిక్ కల్చరల్ సెంటర్, మైనార్టీలకు ఇళ్లు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీల కోసం 55 ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తే ఇప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆరు ఇంజినీరింగ్ కాలేజీలను మాత్రమే ఉంచిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 4శాతం రిజర్వేషన్ చేసిందని, సీఎం కేసీఆర్ మాత్రం తమ సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని వాపోయారు.

ఆత్మకూర్: అధికారంలోకి వచ్చిన వెంటనే 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీనిచ్చిన కేసీఆర్ పదేళ్లు అవుతున్నా హామీని గాలికొదిలేసారని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. గురువారం పట్టణానికి చెందిన మహమ్మద్ గాయాసుద్దీన్‌ను ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ వనపర్తి జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ సయ్యద్‌సలీంపాష, రాష్ట్రకోకన్వీనర్ షైక్‌బాబ నియమాకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రూ.లక్షల కోట్లు విలువచేసే వేలాది ఎకరాల వక్ఫ్‌భూములు అన్యాక్రాంతమవుతున్న పట్టించుకోవడం లేదని వాపోయారు. ముస్లింలకు అన్యాయం చేస్తున్న రాజకీయపార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

బీఆర్‌ఎస్‌ను వీడనున్న మైనార్టీలు

గోపాల్‌పేట: రేవల్లి మండలంలో మైనార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీని వీడనున్నట్లు సమాచారం. స్థానికంగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే మండల నాయకులు సహకరించడం లేదని బీఆర్‌ఎస్ మైనార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు సాక్షితో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీపై అభిమానం ఉన్నా.. కొందరి వల్ల పార్టీని వదిలేయాలని అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తమను పట్టించుకోకుంటే పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నామని చెన్నారం, రేవల్లి, తల్పునూరు, నాగపూర్ గ్రామాల నుంచి సుమారు 200 మంది మైనార్టీ కార్యకర్తలు ఒకేసారి పార్టీని వీడుతామని తెలిపారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి



వినతిపత్రం అందిస్తున్న వీపనగండ్ల రైతులు

పెబ్బేరు రూరల్: ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని పీజేపీ ఎడమ కాల్వ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం పెబ్బేరు మండల కేంద్రంలోని పీజేపీ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ ఎస్‌ఈ నెహ్రూకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ వీపనగండ్ల ఉమ్మడి మండలంలో పీజేపీ ఎడమ కాల్వకు సాగునీరు రాక చివరి ఆయకట్టు పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. సాగు నీరందక మూడు గ్రామాలతో పాటుగా తూంకుంట రెవెన్యూ శివారులో ఇప్పటికీ దాదాపు 550 ఎకరాల్లో పంట ఎండిపోయిందన్నారు. ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి అయిందని, నష్టపోయిన పంటకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. గోపల్‌దిన్నె రిజర్వాయర్ వెనుక భాగంలో ఉన్న డిస్ట్రిబ్యూటర్లను కనీసం మూడు రోజుల పాటు బంద్ చేసి ముందు ఆయకట్టు రైతులకు నీరు అందిస్తే మిగిలిన పంటలను కాపాడుకోగలుగుతారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్‌పాష, ఆవాజ్ జిల్లా కార్యదర్శి పెద్దఖాజా, రామచంద్రయ్యగౌడ్, నిరంజన్, రైతులు నిరంజన్, వెంకట్, రామన్‌గౌడ్, నాగరాజు, వెంకటమ్మ, వెంకటస్వామి, పెద్దబిచ్చన్న, శ్రీకాంత్, వెంకటయ్య, బుడ్డన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి



బీఆర్‌ఎస్‌లో చేరిన పాన్‌గల్ నాయకులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: మక్తల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్న తనను మరోసారి ఓట్ల రూపంలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో మండల స్థాయి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నికల వేళ అమలు చేయలేని, అబద్దపు హామీలతో కాంగ్రెస్, మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ పార్టీ నాయకులు వస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 6న మక్తల్‌లో నిర్వహించే కేసీఆర్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ శివరంజని, విండో అధ్యక్షులు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప, గడపకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చింతకుంటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో అభిలాష్‌రావు, తిలకేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

కొత్తకోట రూరల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని సత్యహళ్లి, అమడబాకుల గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ లవన్న, ఎంపీటీసీ శేషిరెడ్డి, కె.శ్రీనివాస్‌జీ, తిరుపతయ్య, రామదాసు తదితరులు ఉన్నారు.

నేడు ఎస్‌ఈఏఎస్ పరీక్షలు

పాన్‌గల్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర విద్యా సాధన పరీక్షలను (ఎస్‌ఈఏఎస్) పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో 3, 6, 9వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించాలని, పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఎమ్మార్సీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంపిక చేసిన పాఠశాలల హెచ్‌ఎంలు, ఆయా పాఠశాలల ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు సమన్వయంతో పరీక్షలను నిర్వహించాలన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత

గోపాల్‌పేట: మండల కేంద్రం నుంచి చెన్నూరు వెళ్లే దారిలో గురువారం రెండు ఇసుక ట్రాక్టర్లు, ఒక జేసీబీ పట్టుకుని కేసు నమోదు చేసినట్లు గోపాల్‌పేట ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. చెన్నూరు రోడ్డులో ఉన్న వాగులో ఇసుక తీసి బయటికి తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్లను ఆపి అనుమతి పత్రాలు చూపించమని కోరారు. ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో రెండు ఇసుక ట్రాక్టర్లు, ఒక జేసీబీ పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి యజమాని పుల్లయ్యపై కేసు నమోదు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెబ్బేరు రూరల్: మండలంలోని కొత్తసూగూరుకు చెందిన బత్తిని కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి బీఆర్‌ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు సర్పంచ్ వెంకటేష్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గురువారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జయన్న, శ్యామ్‌ప్రసాద్, జూదం బీసన్న, ఆడెం మధు, గోవిందు, సాంతయ్య, బాలచంద్రుడు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన బాలకిషన్ అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సూచనమేరకు బాలకిషన్ అంత్యక్రియల కోసం ఆ పార్టీ నాయకులు బాధిత కుటుంబసభ్యులను ఆర్థికసాయం అందజేశారు. నాయకులు శ్రీనివాస్ బహదూర్, ఎండీ ఉస్మాన్, దానం బాలరాజు అన్నారు.

హాస్టల్ విద్యార్థులకు బెడ్స్ పంపిణీ

కొల్లాపూర్: పట్టణంలోని ఎస్సీ(ఏ) ప్రభుత్వ బాలుర వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బెడ్లను గురువారం హాస్టల్ వార్డెన్ పసుల సత్యనారాయణ యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు నారమ్మ, గుంతమ్మ, నవీన్‌కుమార్, హాస్టల్ కమిటీ చైర్మన్లు శివరాం, రాజశేఖర్, వరప్రసాద్ తదితరులున్నారు.



ఘనంగాఆపాండురంగస్వామి రథోత్సవం



కానాయపల్లిలో..



మూలమళ్ల పాండురంగస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆత్మకూర్: మండలంలోని మూలమల్లలో పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభోవంగా కొనసాగుతున్నాయి. గురువారం వేలాది మంది భక్తుల సమక్షంలో పాండురంగస్వామి రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అలాగే స్వామివారి ఊరేగింపులో భజన మండలి ఆధ్వర్యంలో కీర్తనలు ఆలపించారు, ప్రత్యేక పూజలు, మహామంగళహారతి, ప్రసాద వితరన భక్తిశ్రద్ధలతో చేశారు. ఈసందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు శ్రీధర్‌జ్యోషి, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కోటిలింగేశ్వర ఆలయంలో ఆరుద్ర పూజలు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల దత్తకోటి లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి ఏకరుద్రాభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు శేఖరయ్య తెలిపారు. పరమశివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో శివలింగానికి భక్తులు పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని ఆలయంలోని శివలింగానికి పాలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వనపర్తిలో..



అమరచింతలో సంబరాలు చేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్: నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అశ్వతామరెడ్డి ఎంపికపై గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన అశ్వద్ధామరెడ్డి ఒక్కోమెట్టు ఎక్కుతూ వచ్చాడని, పేదల కష్టాలు తెలిసిన ఆయన ఎమ్మెల్యే అయితే నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో సీతారాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, బాశెట్టి శ్రీను, పెద్దిరాజు, సూగురు రాములు, మధు, మధుసూదన్ రెడ్డి, దాసరాజు, ప్రవీణ్, ఈశ్వర్ గౌడ్, దేవేందర్, గోపినాథ్ యాదవ్, అరుణ్, రాఘవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్/అమరచింత: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రేచింతల శ్రీను అన్నారు. బీజేపీ మక్తల్ అభ్యర్థిగా మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో గురువారం బీజేపీ నాయకులు పట్టణంలోని గాంధీచౌక్, అమరచింత పట్టణంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో కొండపురం రాము, గాడిశేషు, రఘుయాదవ్, బాలకృష్ణ, వెంకట్రాములు, రాము, అశోక్, లక్ష్మీనారాయణ, ఎల్లన్న, రాజు, శ్యామభాస్కర్, వెంకటేశ్వర్, నరాల నారాయణ, అశోక్, విజయ్, జగన్నాథం తదితరులు ఉన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తేనే సత్ఫలితాలు



కొర్లకుంటలో అంగన్‌వాడీ టీచర్లకు సూచనలు ఇస్తున్న ఎంపీడీఓ కతలప్ప

వీపనగండ్ల: ఉద్యోగులు వివిధ శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని మండల అభివృద్ధి అధికారి కతలప్ప అన్నారు. గురువారం కొర్లకుంట, బొల్లారం గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన తాగు నీరు, మరుగుదొడ్డి, విద్యుత్ వంటి సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలను నడపాలని ఆయన టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రాము, అంగన్వాడీ టీచర్ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

నాయకులు ప్రచారంలో.. కూలీలు పంట పొలాల్లో..



అమరచింతలో ప్రచారం చేస్తున్న నాయకులు



కొంకన్‌వానిపల్లి శివారులో పత్తి ఏరుతున్న కూలీలు

అమరచింత: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పల్లెల్లో మొదలయ్యింది. ప్రతిరోజు ఆయా పార్టీలకు చెందిన నాయకులు తమ అభ్యర్థిని గెలిపించాలంటూ గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఐతే నాయకులు వచ్చే సమయానికి గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు, రైతులు పంట పొలాల్లో పనుల కోసం వెళ్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో నాయకులకు తాళాలు వేసిన ఇళ్లు, వృద్ధులు, చిన్న పిల్లలను లాలిస్తున్న వారు మాత్రమే కనిపిస్తున్నారు. ప్రస్తుతం పత్తితో పాటు వరి, చెరుకు పంటలు కోతలకు వస్తుండటంతో రైతులు, కూలీలు పొలం బాట పట్టగా, నాయకులు మాత్రం గ్రామాల బాట పడుతున్నారు.

అభివృద్ధి పేరుతో నిలువు దోపిడీ



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో మధుసూదన్‌రెడ్డి



పెబ్బేరులో మాట్లాడుతున్న మేఘారెడ్డి

పెబ్బేరు రూరల్: వనపర్తి నియోజకవర్గంలో నియంత పాలన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని ఓడించాలని కాంగ్రెస్ నాయకుడు తూడి మేఘారెడి పిలుపునిచ్చారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో పెబ్బేరు, శ్రీరంగాపురం మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అవినీతిలో కూరుకుపోయిన బీఆర్‌ఎస్‌లో చేరి రావుల చంద్రశేఖర్‌రెడ్డి తన విలువలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో ఆశన్న, సురేందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రంజిత్, షకీల్, రామన్‌గౌడ్, వీరస్వామి, జయపాల్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

అమరచింత: మక్తల్ పట్టణంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని తమ మద్దతుదారులకు సీతాదయాకర్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని సూగూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు గురువారం వనపర్తిలోని ఇందూ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, కల్వరాల శివ, బిచ్చన్నయాదవ్, కుమ్మరి రాముడు, జుర్రు వెంకటయ్య, అయ్యలు పాల్గొన్నారు.

మదనాపురం: మండలంలోని లక్ష్మీపురం, దుప్పల్లి గ్రామాల నుంచి గురువారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండన్నయాదవ్, రాజు, బుజ్జినాయక్, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.